# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త


## తిరుపతి నుండి రాజమండ్రికి విమాన సర్వీసు ప్రారంభం



రేణిగుంట, అక్టోబర్ 1 ప్రభాతవార్త

తిరుపతి ఆధ్యాత్మిక నగరం నుండి రాజమండ్రి చారిత్రాత్మక నగరానికి అలయన్స్ ఎయిర్ సంస్థ మంగళవారం తొలి విమాన సర్వీసును ప్రారంభించింది. తొలి ప్రయాణికుడికి బోర్డింగ్ పాస్ అందజేసి కేక్ కటింగ్ చేసి తొలి సర్వీసును లాంఛనంగా ప్రారంభించారు. తిరుపతి నుండి ఉదయం 7..40 నిమిషాలకు బయలుదేరి రాజమండ్రికి 9..25 నిమిషాలకు విమానం చేరుకుంటుందని విమానయాల సర్వీసు ప్రతినిధులు తెలిపారు. ఈ విమానం వారానికి మూడు రోజులు మంగళవారం, గురువారం, శనివారం సేవలను ప్రయాణికులకు అందజేస్తుంది. కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ భూమి నాథన్, ఎయిర్పోర్ట్ మేనేజర్ మణిదీప్,అలియన్స్ ఎయిర్ ఇండియా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ చెంగాళమ్మకు శ్రీ రాజరాజేశ్వరి అలంకారం



సూళ్లూరుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవ రాత్రులలో భాగంగా శ్రీచెంగాళమ్మ బుధవారం శ్రీ రాజరాజేశ్వరి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చింది. అలంకారానికి ఉభయకర్తలుగా మద్దులూరు మురళీ కృష్ణరాజు, అనిత దంపతులు వ్యవహరించారు. యాగ మండపంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య నిర్వహించిన చండీ యాగానికి ఎ.దొరబాబు రెడ్డి, సుహాసిని దంపతులు ఉభయకర్తలుగా ఉన్నారు. అమ్మణ్ణికి సూళ్లూరుపేట పోలీసు శాఖ వారు సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయక కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మి, సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడు, ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎసిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పచ్చా మాధవనాయుడు తదితరులు ఉన్నారు.



# మహోన్నతరథంపై వైకుంఠపతి

### ఉభయదేవేరులతో మలయప్ప కటాక్షం

### -అశ్వాలుగా రథంలాగిన భక్తులు, అధికారులు

తిరుమల, అక్టోబర్ 1(ప్రభాతవార్తప్రతినిధి:

స్వయంగా బ్రహ్మదేవుడే దగ్గరుండి కలియుగవైకుంఠంలో తొమ్మిదిరోజులు నిర్వహించే బ్రహ్మోత్స వాల్లో బుధవారం ఉదయం వైకుంఠవాసుడు భూదేవిశ్రీదేవిసమేత మలయప్పస్వామి మహోన్నతరథంపై భక్తులను కటాక్షించాడు. తనసేవలో ఒకరేమిటి అందరూ సేవకులేఅన్నవిధంగా మారి స్వయంగా టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,, శాంతారాం, శేఖర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం అందరూ భక్తులు కూడా స్వామివారి రథంలాగి పునీతులయ్యారు. ఈ జన్మకు ఇదీ చాలు స్వామీ అంటూ రెండుచేతులా భక్తితో నమస్కరించారు. ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత ఆలయంలోపల నుండి పారుపత్తేదార్ హిమత్‌గిరి,అర్చకులు ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాల నడుమ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని బంగారుగొడుగు అమర్చిన దివ్యరథంపైకి చేర్చారు. ఉదయం 7గంటలకు అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి రథంముందు భక్తులు గోవిందా...తిరుమలవాసా గోవిందా....ఏడుకొండలవాడా గోవింద అనే నామస్మరణలతో స్వయంగా ఈ రథాన్నిలాగి భక్తిపారవశ్యం చెందారు. దేవదేవుడు గరుడధ్వజుడై నాలుగు గుర్రాలు పూన్చిన రథంపై విహరించాడు. స్వామీ మమ్మల్ని కటాక్షించు అంటూ టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, శాంతారాం,నరేశ్,మాజీ సభ్యుడు శేఖర్‌రెడ్డి, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, జెఈఓ వీరబ్రహ్మం, సిఇ సత్యనారాయణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, తిరుమల అదనపుఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, వివిఎస్ఓ సురేంద్ర ,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి తదితరులు స్వయంగా దేవుని రథాన్ని లాగి పునీతులయ్యారు.

## "కల్కిఅవతారం" భక్తకోటికి అభయం



తిరుమల,అక్టోబర్1 ప్రభాతవార్తప్రతినిధి:

కలియుగాంతంలో స్వామి కల్కిమూర్తియై గుర్రంపై పయనిస్తూ ,ఖడ్గధారియై దుష్ట శిక్షణం, శిష్టరక్షణం చేస్తాడని తార్కాణంగా సాలకట్ల వార్షికబ్రహ్మోత్స వాల్లో చివరి వాహనంగా బుధవారంరాత్రి అశ్వవాహ నంపై కల్కిఅలంకారంలోభక్తులను కటాక్షించాడు. ఈ అశ్వవాహనత్వం, కల్కి అవతారాన్ని గుర్తుచేస్తుంది. కల్కిఅవతారంలో దర్శనం చేసుకున్న భక్తులకు మోక్షం లభిస్తుందని ఐతిహ్యం. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, శాంతారాం,నరేశ్, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, జెఈఓ వీరబ్రహ్మం, సిఇ సత్యనారాయణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, తిరుమల అదనపుఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, వివిఎస్ఓ సురేంద్ర ,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు రెండు కేంద్ర విద్యాలయాలు

చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లాకు రెండు కేంద్ర విద్యాలయాలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోడి అధ్యక్షత దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ కమిటీ ఆన్ ఎకనామిక్ ఎఫైర్స్‌లో చిత్తూరు జిల్లాలో రెండు కేంద్ర విద్యాలయాలు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు చిత్తూరు మంగసముద్రంలో ఒక కేంద్ర విద్యాలయం, కుప్పం నియోజకవర్గం కుప్పం మండలం బైరుగానిపల్లి గ్రామంలో ఒక కేంద్ర విద్యాలయం ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. జిల్లాల విభజన అనంతరం చిత్తూరు జిల్లాలో పెద్దగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ విద్యాలయాలు లేకుండా పోయాయి. ఈ మేరకు నూతనంగా ఏర్పాటైన చిత్తూరు జిల్లాలో కేంద్ర విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని, తద్వారా చిత్తూరు జిల్లా అభివృద్ధి చెందుతుందని పలువురు భావించారు. ఈ మేరకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు సైతం చిత్తూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని గత ఏడాది కేంద్రీయ విద్యాలయ కమీషనర్‌కు లేఖ రాశారు. చిత్తూరుకు కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం పట్ల ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడుతో పాటు బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లాలు హర్షం వ్యక్తం చేశారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు నివాసంలో బుధవారం రాత్రి తెలుగుదేశం నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## శ్రీదుర్గా అలంకరణలో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ

### వైభవంగా దేవీ నవరాత్రి మహోత్సవాలు

చంద్రగిరి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:



సత్యప్రమాణాలకు నెలవైకొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారు శ్రీ దుర్గా అలం కరణలో పూలరథంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవీ నవరాత్రి మహో త్సవాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ఛైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి పాలక మండలి, ఈఓ మమత పర్యవేక్షణలో దేవీ నవరాత్రి మహో త్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఆలయ అర్చకులు సూరిస్వామి అమ్మవారికి వేకువజామున అభిషేకం జరిపించారు. సాయంత్రం 7 గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తిని వేంచేపుగా ఆలయ పడికావలికి చేర్చి వివిధరకాల సుగంధ భరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో అమ్మవారిని విశేష అలంకరణ గావించి పూలరథంపై అధిష్టింపజేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, బ్యాండుబాజాల నడుమ భక్తుల భజనలతో అమ్మవారి వాహనసేవ కన్నుల పండువగా సాగింది. ఈ వాహనసేవకు తిరుపతికి చెందిన డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, అగరాలకు చెందిన తూకాకుల మునిలక్ష్మి జయచంద్రారెడ్డి (జెసిఆర్), చంద్రగిరి శ్రీరాఘవేంద్ర అయ్యంగార్ బేకరి అండ్ స్వీట్స్ యజమాని బోడిరెడ్డి ఈశ్వర్ రెడ్డి అండ్ బ్రదర్స్ దాతలుగా వ్యవహరించారు.

## దుర్గాదేవిగా అలంకారంలో మరగదాంభిగా




కాణిపాకం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు బుధవారం మరగదాంభిగా అమ్మవారు శ్రీదుర్గాదేవిగా అలంకృతులై భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గతనెల 22 నుండి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న విషయం విధితమే. ఈమేరకు బుధవారం అమ్మవారికి దుర్గాదేవి అలంకారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో ఆలయంలో ఉదయం అర్చకులు స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలను నిర్వహించారు.అనంతరం అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈమేరకు భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు.తిరిగి రాత్రి అలంకరించిన అమ్మవారిని ప్రత్యేక పల్లకిపై వుంచి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా సచ్చిదానందమూర్తి



తిరుపతి విద్య, అక్టోబర్ 1 ప్రభాత వార్త.

జాతీయ సంస్కృత వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇంచార్జిగా ప్రొఫెసర్ సచ్చిదానందమూర్తిని నియమిస్తూ వీసీ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.గత ఐదు సంవత్సరాలుగా సుదీర్ఘకాలం పరీక్షల నియంత్రణ అధికారిగా పనిచేసిన డాక్టర్ కంభంపాటి సాంబశివమూర్తి బుధవారం పదవీ విరమణ పొందారు.ఈ కార్యక్రమంలో వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్, డీన్లు, అధ్యాపకులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం నూతన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా నియమితులైన ప్రొఫెసర్ సచిదానందమూర్తిని వీసీ,అధ్యాపకులు అభినందించారు.

# జిఎస్టీ తగ్గింపుతో వ్యవసాయానికి ప్రయోజనం

### - ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, కలెక్టర్ సుమిత్‌కుమార్‌లు



చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: జిఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రంగానికి, రైతులకు భారీ ప్రయోజనం చేకూరిందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, కలెక్టర్ సుమిత్‌కుమార్‌లు పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో పిజిఆర్ఎస్ సమావేశభవనంలో బుధవారం వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, మేయర్ అముద, చూడ ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుండి దేశ వ్యాప్తంగా కొత్త జిఎస్టీ శ్లాబులు అమలులోకి వచ్చాయని, ప్రధాని నరేంద్రమోడి ఆగస్టు 15న ఎర్రకోట నుండి జిఎస్టీ ఫలాలు ప్రకటించడం జరిగిందన్నారు. జిఎస్టీ తగ్గింపుతో వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు తెలియజేయడానికి దసరా నుండి దీపావళి వరకు జీఎస్టీ ప్రచారంను దేశ వ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు వినియోగించే వస్తువులు, పనిముట్లపై ఇది వరకు 13, 7 శాతం జిఎస్టీ శ్లాబులు వుండగా వీటిని ప్రస్తుతం ఒకే ఒక శ్లాబ్‌గా సవరిస్తూ 5 శాతంకు తగ్గించడం జరిగిందన్నారు. జిఎస్టీ విధానంలో సంస్కరణలు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం జిఎస్టీ 2.0 విధానం అమలులోకి తెచ్చిందన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికికి మురళీమోహన్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం, వైద్య పరికరాలు, విద్యా సామాగ్రి, ఆరోగ్య బీమా అంశాలపై పెద్ద ఎత్తున రాయితీలు అందించడంతో పాటు కొన్నింటికి జిరో శాతం జిఎస్టీకి పరిమితం చేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తున్నాయని, జిఎస్టీ తగ్గించడంతో ఈ విషయంను సైతం క్షేత్ర స్థాయి ప్రజల్లో అవగాహన కల్పించడానికి విస్తృతంగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. ొ ఎపిఎంఐపి ఆధ్వర్యంలో లబ్దిపొందిన రైతులకు వివిధ పనిముట్లకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను ఎంపి, ఎమ్మెల్యేలు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి మురళీకృష్ణ, ఉద్యానశాఖ డిడి మధుసూధన్‌రెడ్డి, పట్టుపరిశ్రమల శాఖ జెడి పద్మావతి, మత్స్యశాఖ ఎడి రవికుమార్‌రెడ్డి, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమీషనర్ రఘునాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ కమిషనర్ మా కొద్దు

### - కలెక్టర్‌కు పుత్తూరు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఫిర్యాదు

పుత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త :




పుత్తూరు మున్సిపాలిటీ కమిషనర్ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని, ఆయన మాకొద్దని పుత్తూరు మున్సిపాలిటీ కౌన్సిల్ బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఏడు సమావేశాలు నిర్వహించారని, సభ్యులు చేసిన తీర్మానం అంశాలు ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. కనీసం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించిన దాఖలాలు లేవన్నారు. వార్డులలోని సమస్యలను వార్డు సభ్యులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోవడం పేర్కొన్నారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు శిధిలావస్థకు చేరుకున్నా చర్యలు తీసుకోవడం లేదన్నారు. పార్టీ మారిన కౌన్సిల్ సభ్యులపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తున్నారని తెలిపారు. 4వ వార్డు కౌన్సిలర్ కేశవాచ్చారి ఎన్నిక కోర్డు చెల్లదని తీర్పు ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్నా చర్యలు తీసుకోవడం లేదని కలెక్టర్‌కు విన్నవించారు. ఇలాంటి కమిషనర్ తమకు వద్దని, ఆయన ప్రభుత్వపరమైన చర్యలు తీసుకుని సరెండర్ చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందిస్తూ శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పినట్టు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఛైర్మెన్ హరి, వైస్‌చైర్మన్లు డి.జయప్రకాష్, డి.శంకర్ , కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా పార్వేట ఉత్సవం



శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి పార్వేట ఉత్సవంను నిర్వహించారు. ఆలయ డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి వెంటరాగా పార్వేట నిర్వహిం చారు. స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో రాజేస్, సూరి గురుకుల్స్ చక్కగా అలంకరించారు. బోయిలు మోసుకుంటూ రెండవ గోపురం నుంచి రాజ గోపురం ద్వారా వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ సప్పరాల్లో ప్రతిష్టించి పార్వేట ఉత్సవం నిర్వహించారు .తేరువీధి, నెహ్రూవీధి, ముత్యాల మ్మగుడి వీధి, బహాదూరుపేట కొత్తపేటల మీదుగా సినిమావీధి, నగరివీధి, బజారువీధుల మీదుగా సాగింది.ఉత్సవంతో పాటు డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్సెపెక్టర్ వెంకట స్వామి,ఆలయ ప్రధానార్చ కులు కరుణాకర్ గురుకుల్, సూపరింటెండెంట్ శ్రీహరి వెంట రాగా పార్వేట ఉత్సవం సాగింది.

### ఆకట్టుకున్న కళా బృందాలు:

శ్రీకాళహస్తిలో జరుగుతున్న నవరాత్రి మహోత్సవాల సందర్భంగా బుధవారం రాత్రి శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించిన పార్వేట ఉత్సవంతో పాటు పట్టణంలోని వందాలాది మంది విద్యార్థులు,చిన్నారులు వివిధ వేషధారణలతో ఆకర్షణీయంగా ఉత్సవం నిర్వహించారు.సుమారు 500 మందికి పైగా వివిధ వేషాలతో ఊరేగింపు సాగింది. ఉత్సవంతో పాటు సంప్రదాయ కళలతో కళ కళ లాడింది.

## రోడ్డెక్కిన పిహెచ్‌సి డాక్టర్లు




చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పిహెచ్‌సి వైద్యాధికారులు బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. పిహెచ్‌సి డాక్టర్ల సంఘ అధ్యక్షులు డాక్టర్ ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రమహేష్, మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ శిరీషలు మాట్లాడుతూ ప్రభుత్వం 30 శాతం వున్న పిజి సర్వీస్ కోటాను 15 శాతంకు తగ్గించడం దారుణమన్నారు. 25 సంవత్సరాలుగా పిహెచ్‌సిల్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగానే వుంటున్నామని, తమకు ఎలాంటి పదోన్నతులు కల్పించకపోవడంతో అదే క్యాడర్లో తాము పదవి విరమణ చెందాల్సి వస్తోందన్నారు. అలాగే వైద్య విధాన పరిషత్ తరహాలో తమకు పదోన్నతులు కల్పించాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మునికుమార్, సుభాష్, హరినాధ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## తిరుచానూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా మౌనిక



తిరుపతి రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

తిరుచానూరు మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్‌గా ఊరుబిండి మౌనిక మునిశేఖర్ బుధవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ తిరుచానూరు మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ది చేయడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. మార్కెట్ యార్డు పరిధిలోని తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాలకు చెందిన వ్యవసాయ రైతులను, వ్యాపారులను సమన్వయ పరుచుకుని మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.పదవి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు, ఎంఎల్ఏ పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ మార్డు వైస్ ఛైర్మన్‌గా మునికృష్ణారెడ్డి, సభ్యులుగా పుష్ప, సరోజ, లతమ్మ, బిరుదాల సిద్దారెడ్డి, శ్రీహరి, జమున, ఆశా, ముంతాజ్ బేగం, విజయ్ కుమార్, రాజేష్, ప్రసన్న, సాంబయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మల్లంగుంట సింగిల్ విండో ఛైర్మన్ చెరుకూరి మధుశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి హరిబాబులు పాల్గొన్నారు.




# రైతుల సంక్షేమమే ఎన్డీయే ధ్యేయం



**కుప్పం, అక్టోబర్ 1(ప్రభాతవార్త** రైతుల సంక్షేమమే ఎన్డీయే కూటమి ధ్యేయమని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. బుధవారం కుప్పం వ్యవసాయ శాఖ అధ్వర్యంలో మండల కార్యాలయంలో సూపర్ జీఎస్టీ – సూపర్‌సేవింగ్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం దసరా కానుకగా జిఎస్టీశ్లాబ్ శాతాన్ని తగ్గించడంతో దేశంలోఅన్నివర్గాల ప్రజలకు,రైతులకు ఇదివరకు కంటేతక్కువ ధరలకే లభిస్తాయన్నారు. తగ్గిన జిఎస్టీతో రైతులకు ఉపయోగపడే వ్యవసాయ పరికరాలు ధరలు తగ్గాయన్నారు. వ్యవసాయ పరికరాలపై ఉన్నజిఎస్టీని 5శాతానికి తగ్గించడంతో రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు. ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల అభ్యున్నతిని ఆకాంక్షించే ప్రభుత్వం అన్నారు. రైతులకు తమ ప్రభుత్వాలు అన్ని విధాలా అండగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్,మున్సిపల్, మండల పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, రాజగోపాల్, పిఏసిఎస్ ఛైర్మన్ కృష్ణమూర్తి, కడ సభ్యుడు రామచంద్ర, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్,జనసేన నరేష్, బిజెపి తులసినాథ్,హార్టీకల్చర్ ఎడి పల్లవి, సేంద్రీయ వ్యవసాయం ఎఒ అమృతవల్లి, ఎఒ ఫయాజ్ బాషా, హెచ్ఒ డింపు ప్రియశ్రీ, ఎఇఒ ఔర ంగ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ వంతెన వద్ద రోడ్డు విస్తరణ పనులకు సర్వే



**కుప్పం, అక్టోబర్ 1(ప్రభాతవార్త** స్థానిక ఫ్లైఓవర్ వ ంతెన ప్రారంభం నుంచి కడ కార్యాలయం సర్కిల్ వరకు రోడ్డువిస్తరణ పనులకు సంబంధించి అధికారులు సర్వే చేపట్టారు. ఇటీవలి కాలంలో ఫ్లైఓవర్ వంతెన వద్ద ప్రమాదాలు జరుగుతున్ననేపథ్యంలో రోడ్డు విస్తరణకు నేతలు చర్యలు చేపడు తున్నారు. దీంతో రోడ్డు విస్తరణ అవకాశాలకై సర్వే చేపట్టారు. కార్యక్రమంలో కడ పిఏసి సభ్యుడు రాజ్‌కుమార్, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్,

# ఆర్టీసీ వైస్ ఛైర్మన్‌చే పెన్షన్ల పంపిణీ



**కుప్పం, అక్టోబర్ 1(ప్రభాతవార్త** కుప్పం పట్టణంలో బుధవారం ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేదల సేవలోకార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వంవృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పట్ల చూపుతున్న సంక్షేమానికి నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందన్నారు. ఈసందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలపైప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, కౌన్సిలర్లు సోమశేఖర్,జాకీర్, నేతలు సత్యేంద్రశేఖర్, ఆర్ఆర్ రవి, నాను, శ్రీధర్, ఉమేర్ ఖాన్, ఖాసి ం, ముజీబ్, రాజేంద్ర ప్రసాద్, గీతమ్మ పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో కుప్పం మున్సిపాలిటీ టాప్



**కుప్పం, అక్టోబర్ 1(ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మంజూరు చేసే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీలో జిల్లాలో కుప్పం మున్సిపాలిటీ తొలిరోజేమొదటి స్థానంలో నిలిచిందని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపల్ పరిధిలో మొత్తం5375 పెన్షన్లకు గాను 5221 పెన్షన్లను 97.13 శాతం మేర పంపిణీ చేశామన్నారు. ఉదయం 6గంటలనుంచే పెన్షన్ల పంపిణీని మొదలు పెడుతూ లబ్దిదారుల ఇళ్ల వద్దకే నేరుగా వెళ్లి పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. కాగా పలమనేరు మున్సిపాలిటీ రెండో స్థానంలో నిలిచింది.

# సోగడబల్లలో స్వస్త్ నారీ వైద్య శిబిరం

**శాంతిపురం, అక్టోబర్ 1(ప్రభాతవార్త**

మండలంలోని సోగడబల్ల గ్రామంలో బుధవారం స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభయాన్ కార్య క్రమంలో భాగంగా ఉచితవైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా వైద్యులు మహిళలకు వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గజేంద్ర,జనసేననేత హరి, స్థానికనేతలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాములగుట్ట ఎస్టీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం

**కుప్పం,అక్టోబర్ 1(ప్రభాతవార్త** మండలం లోని కం గుంది పంచాయతీ రాములగుట్టచేను ఎస్టీ కాలనీలో తహశీల్దార్ చిట్టిబాబు అధ్యక్ష తన పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిం చారు.ఈసందర్భంగా తహశీ ల్దార్ మాట్లాడు తూ గ్రామాల్లో ఎవరైనా దళిత, గిరిజ నుల పట్ల చిన్నచూపు చూస్తే తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే తగుచర్యలు తీసుకుంటామ న్నారు. దుకాణీల్లో ఎక్కడైనా రెండు గ్లాసుల విధానం పెడితే కఠినచర్యలు తప్పవన్నారు. దళిత, గిరిజనులకు ప్రభుత్వ ఆదేశాలతో తగు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లాఅధ్యక్షుడు ప్రకాష్, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, ఆర్ఐ వేణుగోపాల్, కార్యదర్శి శ్రీనివాస్, విఆర్వో మురుగయ్య, మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్న బ్యాంక్ మేనేజర్



***కల్లూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త*** కూటమి ప్రభుత్వం రైతులకు డ్వాక్రా మహిళలకు ఆర్థిక ఎదుగుదలకు సమృద్ధిగా ఎన్నో పథకాలను తీసుకువస్తుంటే, బ్యాంక్ మేనేజర్ దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తు న్నారని ఖాతాదారులు వాపోతున్నారు. పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలం కొమ్మిరెడ్డిగారిపల్లిలోని సప్తగిరి గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ పని తీరుపై ఖాతాదారులు, రైతులు, డ్వాక్రా మహిళలు మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు డ్వాక్రా మహిళలకు ఆర్థిక ఎదుగుదలకు సమృద్ధిగా ఎన్నో పథకాలను తీసుకువస్తుంటే, బ్యాంక్ మేనేజర్ వ్యవహార శైటి వేరే విధంగా ఉందంటున్నారు. బుధవారం రైతులు పంట రుణాలను రెన్యువల్ చేసుకోవడానికి వెళితే కనీసం సమాచారం గానీ,వారిని పట్టించుకున్న పాపాన పోలేదు డ్వాక్రా రుణాల కోసం వెళితే, వారిని ముప్పు తిప్పలు పెడుతూ, రోజుల తరబడి తిప్పించుకుంటూ మానసిక మానసిక వేదనకు గురి చేస్తున్నారని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుకు వెళ్లిన వయవృద్ధుల పట్ల మానవత్వంతో ప్రవర్తించకుండా గంటలు తరబడి నిలబెట్టి వారిని ఇబ్బందులకుగురిచేస్తున్నారనివాపోయారు. ఉన్నతాఅధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గౌరవ మర్యాదలతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ

**పాలసముద్రంఅక్టోబర్ 1 ప్రభాతవార్త** పాలస ముద్రం మండలంలోని వనదుర్గాపురం పంచాయ తీ లో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో సూపర్ సక్సెస్ గా జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించడానికి పార్లమెం టు సభ్యులు దగ్గు మల్ల ప్రసాదరావు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ అయిన డాక్టర్ థామస్ ఇద్దరు కలిసి ఇంటింటికి వెళ్లి గౌరవ మర్యాదలతో చిరునవ్వుతో పలకరించి పెన్షన్ దారుడికి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ స్లాబ్ల లలో గల మార్పుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎంపీ, ఎమ్మెల్యేల పర్యటన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న దుండగులు అరెస్ట్

## - అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి



తిరుచానూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: తిరుచానూరు స్టేషన్ పరిధిలోని మంగళం కోటర్స్ మరియు గతంలో అనేక ప్రాంతాల్లో నేరాలకు పాల్పడిన దుండగులను తిరుచానూరు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారి మరియు డీఎస్పీ ప్రసాద్ బుధవారం తమ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి అరెస్టు కాబడిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ సెప్టెంబర్ 10 మరియు 11వ తారీకుల్లో తిరుచానూరు స్టేషన్ పరిధి అయిన మంగళంలోని తుడా కోటర్స్ నందు ఎమ్ఐ జి ఫ్లాట్ 88లో దొంగతనానికి పాల్పడిన ఏడుగురు దుండగులను అరెస్టు చేసామని అన్నారు. వీరిలో ఏ1గా తోటా శివకుమార్ అనే నిందితుడు గతంలో 150 పైగా వున్న కేసులలో శిక్ష అనుభవించి నెల క్రితం విడుదలై వెంటనే మరో నేరానికి పాల్పడినట్లు తెలిపారు. వీరందరిని కోర్టుకు హాజరు పరచునున్నట్లు తెలియజేశారు. నిందితుల నుండి 241 గ్రాముల బంగారు. ఒకటిన్నర కేజీ వెండి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దుండగులను చాకచక్యంగా అరెస్టు చేసిన తిరుచానూరు సీఐ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై జగన్నాథ్, అరుణ, సాయినాథ్ చౌదరి, క్రైమ్ పార్టీ సిబ్బంది టీ ప్రభాకర్, వివిఎన్ ప్రసాద్, ఎన్. ప్రసాద్, రఫీలను తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు అభినందించి వారికి నగదు రివార్డులను అందజేశారు.

# పికేఎం ఉడా ఛైర్మన్‌ను సన్మానించిన టిడిపి నాయకులు

**పలమనేరు టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**

పలమనేరు,కుప్పం,మదనపల్లె అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ డా.సురేష్‌బాబును బుధవారం స్థానిక టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు.స్థానిక టిడిపి కార్యాల యంలో నాయకులతో ఆయన సమావేశం నిర్వహిం చారు.ఈ నెల 6న కుప్పంలో జరగన్ను తన ప్రమాణ స్వీకా రానికి పలమనేరు నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రమణ్యం గౌడ్,బ్రహ్మయ్య, ఖాజా, నాగరాజు, మదన్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కాలనీ మౌలిక సదుపాయాల కల్పనకు సత్వరం ప్రతిపాదనలు



***యాదమరి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*** యాదమరి మండలం ఓటివారిపల్లి ఎస్టీ కాలనీలో మౌళిక సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు సత్వరం రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. యాదమరి మండలం ఓటివారిపల్లి గ్రామంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ బుధవారం ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీ వాసులు తమ కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరడంతో కలెక్టర్ సుమిత్‌కుమార్ కాలనీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు మంజూరు చేయడంతో పాటు సిమెంటు రోడ్లు, మంచినీటి వసతి కల్పించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ నిర్ధేశించిన గడువులోపు లబ్దిదారులకు పంపిణీ చేయాలన్నారు. అనంతరం మాదిరెడ్డిపల్లి పిహెచ్‌సిని తనిఖీ చేసిన కలెక్టర్ పిహెచ్‌సి డాక్టర్ వరప్రసాద్‌తో పాటు సిబ్బంది సమయ పాలన కచ్చితంగా అనుసరించి రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. పిహెచ్‌సి ఆవరణలో మెరుగైన పారిశుద్యం, మంచినీటి సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పిహెచ్‌సి కాంపౌండ్‌లోని పాత భవనం స్థానంలో కొత్త భవనం నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. తహసీల్దారు పార్థసారధి, మండల వ్యవసాయ అధికారి దీప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో బిజెపి జెండా



**గుడిపాల, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించి బిజెపి పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పూనుకుంటున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్‌నాయుడు పేర్కొన్నారు. మండలంలోని కీలారిపల్లి, కుప్పిగానిపల్లి గ్రామాల్లో బుధవారం జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీశ్వంర్‌నాయుడు బిజెపి జెండాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో దేశం అంచలంచెలుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ముందడుగు వేస్తోందన్నారు. క్షేత్ర స్థాయి నుండి బిజెపిని బలోపేతం చేయడానికి పార్టీ శ్రేణులు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా, మండల బిజెపి అధ్యక్షురాలురమ,నాయకులుబండి సోమనాథ్,నంది మాధవ్,మోహన్ నాయుడు,ఎలుమలై పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్‌రెడ్డిని కలిసిన వైకాపా నాయకులు



**గుడిపాల, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** లిక్కర్ కేసులో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరు కావడంతో తిరుపతిలో ఎంపీ మిథున్‌రెడ్డిని చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి నేతృత్వంలో మండల వైకాపా నాయకులు ఎంపి మిథున్‌రెడ్డిని కలిశారు. ఎంపీ మిథున్‌రెడ్డిని కలిసిన వారిలో వైకాపా నాయకులు, ఎంపిపి ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్‌లు రజనీకాంత్, మదుసూధన్‌రాయల్‌లు వున్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వం తమ నాయకుడిపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధించినా భయపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

# కారుణ్య నియామక ఉత్తర్వులు అందించిన ఎస్పీ తుషార్ డూడి



**చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** చిత్తూరు హోమ్ గార్డు యూనిట్‌లో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు జి.సురేంద్రబాబు భార్య కె.ఆర్తికి బుధవారం ఎస్పీ తుషార్ డూడి కారుణ్య నియామకాల్లో భాగంగా సి కేటగిరిలో ఉద్యోగం కల్పిస్తూ ఉత్తర్వులు అందజేశారు. అలాగే అనారోగ్యంతో మృతి చెందిన హోమ్‌గార్డు దామోదర్ నాయుడు పిల్లలకు హోమ్‌గార్డు ఫ్యామిలీ బెనిఫిట్ ఫండ్ నుండి 3.50 లక్షల రూపాయల చెక్కును ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎదైనా అవసరం వచ్చినపుడు తనను సంప్రదించాలని, బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ ఆపరేషన్, ఇన్‌ఛార్జీ అడ్మిన్ ఎఎస్పీ రాజశేఖర్‌రాజు, ఎంటిఒ ఆర్ఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.7.82 కోట్ల జడ్పీ నిధులు విడుదల

**చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ పరిధిలో కాంట్రాక్ట్ పనులు చేపట్టి బిల్లుల చెల్లింపులు జరుగకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాంట్రాక్టర్లకు జిల్లా పరిషత్ శుభవార్త చెప్పింది. జిల్లా పరిషత్ బుధవారం పెండింగ్ బిల్లులకు సబంధించి 7,82,63,253 రూపాయలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఎంపిడిఒల ఖాతాల్లో జమ చేసింది. జిల్లా పరిషత్ పరిధిలో 2018-19 ఆర్థిక సంవత్సరంతో పాటు ప్రస్తుతం జరిగిన పనులకు సక్రమంగా బిల్లులు మంజూరు కావడం లేదు. దీంతో జడ్పీ పరిధిలో పనులు పూర్తి చేసిన అత్యధిక కాంట్రాక్టర్లకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో వున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం 5 లక్షల రూపాయలలోపు వున్న పనులకు సంబంధించి బిల్లులను చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేయడంతో జడ్పీ 5 లక్షల రూపాయలలోపు వున్న 372 పనులకు ఈ మొత్తంను విడుదల చేసింది. కాంట్రాక్టర్లు బిల్లుల చెల్లింపు విషయమై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఎంపిడిఓలను సంప్రదించాల్సి వుంటుంది.

# డీఎంఅండ్‌హెచ్‌ఓచే కాణిపాకం పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ



**కాణిపాకం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** కాణిపాకం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ డిటీ సుధారాణి బుధవారం ఆకస్మికంగా తని ఖీ చేశారు. ఈసందర్భంగా పీహెచ్‌సీలోని సిబ్బంది హాజరుపట్టీని వివిధ రకాల ఆరోగ్య సేవలపై రికార్డులు, స్కానింగ్ పరికరాల నిర్వహణ వంటి వాటిని పరిశీలించారు. అలాగే స్వస్త్‌నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరాలలో ప్రజలకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్, తల్లిబిడ్డ సేవలు, గర్భాశయ క్యాన్సర్,వయోవృద్ధుల ఆరోగ్యపరీక్షలు, కిశోరి బాలికల ఆరోగ్య పరీక్షలు, క్షయవ్యాధి స్క్రీనింగ్, ఆయుష్‌సేవలు, టీకాలు కార్యక్రం వంటి వాటి సేవల గురించి అన్ని రకాల యాప్స్ నందు అప్డేట్ చేయడం ఆస్పత్రి కాన్పులు పెంచడం పరిసరాల పరిశుభ్రత వంటి పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అరగొండలో ఘనంగా పోషన్‌మా కార్యక్రమం



**తవణంపల్లె, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** మండలం లోని మేజర్ గ్రామ పంచాయతీ అరగొండలో ఈనెల 16 నుండి అక్టోబర్ 17 వరకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోషన్ మా కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అరగొండ సచివాలయ పరిధిలోని గర్భవతులు సీమంతాలు నిర్వహించడంతో పాటు బాలింతలకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. అలాగే మండల వైద్యాధికారి డాక్టర్ మోహన్‌వేలు ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ, వ్యాధి నిరోధక అవగాహన, ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలో గుర్తించడంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ నాగరత్నం, స్థానిక సర్పంచ్ మల్లుదొరై ప్రశాంత్‌కుమార్, కార్యదర్శి మురుగేశన్, మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటేశ్వర చౌదరి, అరగొండ సింగిల్ విండో అధ్యక్షుడు రంజిత్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ సునీల్ చౌదరి, కోకన్వీనర్ కంప్యూటర్ శివ, హెల్త్ సూపర్‌వైజర్ రాజశేఖర్, మండల టీడీపీ నాయకులు ఎ.రఘుపతిలతో పాటు వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# పింఛన్ లబ్ధిదారులకు నగదు పంపిణీ



**పూతలపట్టు, అక్టోబర్ 1 ప్రభాతవార్త** పూతలపట్టు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటూరు మురళి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మురళీమోహన్ పాల్గొన్నారు. బుధవారం 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్దిదారులకు ఎమ్మెల్యే మురళీమోహన్ నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎక్స్ అధ్యక్షుడు చంద్రమౌళి మండల అధ్యక్షుడు దొరబాబు చౌదరి, భానుచందర్ అమిద్, సుధాకర్, సుకుమార్ కిషోర్ రెడ్డి, అంజద్ రసూల్, వైయస్సార్ సిపి సర్పంచ్ మాసాల మని, బిజెపి నాయకులు మండల అధ్యక్షుడు ప్రసాద్, ప్రభుత్వ శాఖలు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## కరకమాని గంగమ్మకు ప్రత్యేక అలంకరణ

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా

తిరుపతి చింతకాయల వీధిలో

వెలసిన కరకమాని గంగమ్మకు

ప్రత్యేక అలంకరణ

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

# పేదల పక్షాన కూటమి ప్రభుత్వం



**37వ డివిజను భాజపా ఇన్‌ఛార్జీ షణ్ముగం**

**చిత్తూరురూరల్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** వృద్ధులకు భరోసా, వితంతువులకు ఆత్మవిశ్వాసం, దివ్యాంగులకు తోడ్పాడునందిస్తున్న ప్రభుత్వం కూట మి ప్రభుత్వమేనని 37వ డివిజను భాజపా ఇన్‌ఛార్జీ షణ్ముగం పేర్కొన్నారు. ఉదయం నుంచే ఎన్టీఆర్ భరోసా ఫించన్లను వార్డు పరిధిలోని వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో షణ్ముగంతో పాటు వార్డు అడ్మిన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల పెంపు



**చిత్తూరురూరల్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ఫించను సొమ్ములను పెంచి ఇచ్చామని, మూడు నెలల బకాయితో కలిపి చెల్లించామనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావులు పేర్కొన్నారు. బుధవారం నగరపాలక పరిధిలోని 24వ వార్డు శంకరయ్యగుంట, 26వ వార్డు బాలాజీనగర్‌లో పలువురు లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫించను సొమ్ములను అందించారు. ఫించను సొమ్మును ఒకేసారి వెయ్యిరూపాయలు పెంచి ఇవ్వడంపై లబ్దిదారులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, కమీషనరు నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, సహాయ కమీషనరు ప్రసాదు, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జీలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యంతోనే కుటుంబ ఆరోగ్యం



**చౌడేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త** మహిళల ఆరోగ్యం లోనే కుటుంబ ఆరోగ్యముంటుందని వైద్యాధికారి మోనాలన్నారు. మండలంలోని పంచాయతీ కేంద్రం ఆమినిగుంటలో స్వస్థనారీ సశక్త్ పరివార అభయాన్ కార్యక్రమం జరిగింది. మహిళ ఆరోగ్యంగా వుంటే ఆ కుటుంబం ఆరోగ్యంగా వుంటుందన్నారు. ముఖ్యంగా మహిళల్లో రక్తహీనత, రొమ్ముక్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు సోకుతున్నాయనీ, ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పలు పథకాలను గురించి రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యురాలు మల్లిక వివరించారు. తేదేపా నాయకులు జంపాల శ్రీనివాసులు, శంకర, చిన్నవెంకటప్ప, దామోధర్, ఐసిడిఎస్ సిడిపిఒ రాజేశ్వరీ, ఏసీడిపిఒ సుజాత, సూపర్‌వైజలర్లు సులోచనా, రాధ, ఎఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# వైష్ణవీదేవికి మహిషాసుర మర్దిని అలంకారం



**చౌడేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**పుదిపట్ల స్వయంభు వైష్ణవీదేవి ఆలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మహిషాసురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఉదయాన్నే ఆలయంలో ప్రధానార్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి. అమ్మవారికి పంచామృతాభిషేకం, అలంకరణ గావించారు. చింతమాకులపల్లి వెంకట్రమణ, రమాదేవి, మేలుందొడ్డి శ్రీరాములురెడ్డి, కాంతమ్మ, తిరుమణిపల్లి మునిరాజ, ప్రమీల, బెంగళూరు శ్రీనివాసులురెడ్డి, రమాదేవి, రమేష్, లక్ష్మీ, చిన్నరెడ్డెప్పరెడ్డి, రతీదేవిలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ నిర్మాణకర్త వినోద్‌కుమార్‌రెడ్డి వసతులు సమకూర్చారు.

# ప్రతి గర్భవతి పోషకాహారం తీసుకోవాలి

**సదం, అక్టోబర్ 1 ప్రభాతవార్త** ప్రతి గర్భవతి అంగన్వాడీ కేంద్రాల్లో అందజేసే పోషకాహారం తీసుకోవాలని జోగివారిపల్లి సర్పంచ్ అనిత కుమారి అన్నారు. బుధవారం స్థానిక సచివాలయం లో స్వస్త్ నారి శసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలన్నారు.అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహారం ప్రతి గర్భవతి తీసుకోవాలన్నారు . ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మ ఇవ్వాలని, సకాలంలో వైద్య నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 123 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షణ సిబ్బంది నీలకంత, జానకి, శిఖామణి, కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్స్ విద్యా, దీప, మనీషా, శివాని, రషీద్, ఆరోగ్య కార్యకర్తలు రుక్మిణి, నాగరత్నమ్మ, విమల, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది సుజాత, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# సొంత నిధులతో రజకులకు ఇస్త్రీ తోపుడు బండ్లు

## - ప్రజలకు సేవ చేయడమే తెలుసు - ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్



***చిత్తూరురూరల్, అక్టోబరు 1 ప్రభాతవార్త:*** ప్రజలకు సేవ చేయాలన్నదే తన ఆశయమని, ఎవరు ఏమి సాయం అడిగినా లేదనకుండా సాయం చేయడమే తనకు చిన్నప్పటి నుంచి అలవాటైందనీ ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పేర్కొన్నారు. జూలై నెలలో జరిగిన ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో 40, 41 వార్డుల్లోని రజకవృత్తిదారులకు ఇచ్చిన మాట ప్రకారం దసరా సందర్బంగా 25మందికి ఇస్త్రీ తోపుడు బండ్లను అందజేసారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళల కోసం సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. నీవానదికి ఇరువైపులా ప్రహరీ నిర్మించడంతో పాటు వంతెనలు నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, అనుమతులు వచ్చిన వెంటనే పనులు చేపడతామన్నారు. మేయర్ అముద, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, నగర తెదేపా అధ్యక్షుడునరేష్,నాయకులుపచ్చయప్ప, వరలక్ష్మిర రాణి, రమణ, గణేష్ మేస్త్రీ, వెంకటేష్, లీలావతిపాల్గొన్నారు.

# వ్యవసాయ పరికరాలపై తగ్గిన జిఎస్టీ



**పలమనేరు టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** వ్యసాయ పరికరాలపై తగ్గిన జిఎస్టీతో రైతులకు అనేక లాభాలు ఉన్నాయని డిఎల్‌డిఒ రాంచంద్రయ్య మరియు జిఎస్టీ అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.బుధవారం స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో యంత్రాలను తీసుకురావడానికై ప్రభుత్వం వ్యవసాయ యంత్రాలపై 12శాతం నుండి 5 శాతానికి జిఎస్టీ తగ్గించారని తెలిపారు. దీంతో ట్రాక్టర్‌పై రూ.42వేలు ఆదా అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వినోద్,ఏఒ సంధ్య,ఎంపిపి రోజా,పశుసంవర్ధక శాఖ అధికారులు సతీష్‌కుమార్, దనుంజయరెడ్డి, పట్టుపరిశ్రమ శాఖ ఎడి సరోజ తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరు మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్‌కు ఘన సన్మానం



**రామచంద్రాపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** పివిపురం పంచాయతీ గంగమాంబ పురానికి చెందిన పసుపులేటి విజయ్‌కుమార్ తిరుచానూరు మార్కె టింగ్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం ఆయనను మండల టిడిపి అధ్యక్షుడు తిరుమలరెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు చేకూర్ జనార్ధన్ చౌదరి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి కృషి చేస్తామన్నారు. దళారీల వద్ద రైతుల మోసపోకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే పులివర్తి నాని, మండల తెలుగుదేశం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బీజేపీ ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కు ఘన సన్మానం

కేవీబీ పురం, అక్టోబరు 1 ప్రభాతవార్త



మండలంలోని కాట్రపల్లిలో బుధవారం రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కి బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బీజేపీ నాయకులు సన్మాన కార్యక్రమం సన్మాన నిర్మాత పట్నం విశ్వనాథం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంరెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా ఐక్యత భావంతో బీజేపీ పార్టీకి మంచి నాయకుడిగా వెలుగుతున్న ఆయన సేవలను కొనియాడారు.అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంరెడ్డి, మండల నాయకులు జి.కృష్ణయ్య, సన్మాన కార్యక్రమ నిర్మాత విశ్వనాథం, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, జి.వెంకటేష్, టి.నరేష్, మండల అధ్యక్షులు బాబు యాదవ్, మాజీ అధ్యక్షులు మునిశేఖర్‌యాదవ్, కృష్ణయ్య, హరీష్,నరేష్,కాట్రపల్లి బాల చిరంజీవి, పవన్,నాగేశ్వరరావు, శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ నాయకులు, మాజీ సర్పంచ్ విజయరత్నం, గవర్ల మునెయ్య, బాలయ్య, రంగయ్య, మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏడాదిన్నరలో సూపర్ సిక్స్‌తో పాటు మరెన్నో వరాలు



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ప్రచార సభలో కూటమి నాయకుడు నారాచంద్రబాబునాయుడు, యువ నాయకుడు నారాలోకేష్,జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్‌లు ఇచ్చిన హామీలను సూపర్‌గా అమలు చేసారని మాజీశాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్ని వర్గాలను సంతృప్తి పరుస్తూ ఆర్థికంగా ఆదుకుంటున్న కూటమి దసరా కానుకగా ఆటోల వారికి ఆర్థిక సహాయం అందించటం వారిపట్ల కూటమి ప్రభుత్వానికి గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు. విజయాలకు నిదర్శనంగా జరుపుకునే విజయదశమి సందర్భంగా ఆటోల వారిని ఆదుకోవటం అభినందనీయం. ఇచ్చిన మాట ప్రకారం నెలకు రూ.4వేలు పెన్షన్ ప్రతి నెల 1వ తేదీనే ఇంటి తలుపు తట్టి ఇవ్వటం గమనించదగ్గ విషయం అన్నారు. ఒకే సారి 16వేల మందిని ఉపాధ్యాయులుగా నియమించటం ఒక్క చంద్రబాబు నాయుడుకే సాధ్యమైందన్నారు. శ్రీకాళహస్తిలో వైకాపా పాలనలో మూతపడ్డ స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల ఆర్థిక సహాయం అందించి పున: ప్రారంభించిన ఘనత నారాలోకేష్‌కే దక్కిందన్నారు.ఈ సందర్భంగా ఆయన శ్రీకాళహస్తి,తిరుపతి, సత్యవేడు ,సూళూరుపేట, వెంకటగిరి నియోజకవర్గంలోని కూటమి నాయకులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు

## శివయ్య సేవలో గుజరాత్ హైకోర్టు జడ్జి



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని సేవలో బుధవారం గుజరాత్ హైకోర్టు జడ్జి జస్టిస్ సిహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్ కుటుంబసభ్యులతో పాల్గొన్నారు. వారికి ప్రోటోకాల్ మేరకు ఎఇఓ మోహన్,ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. వారితో పాటు స్థానిక కోర్టున్యాయమూర్తులుశ్రీనివాస్‌నాయక్,బేబీరాణి, కృష్ణప్రియ,కోర్టు పర్యవేక్షకులు విలు స్వాగతం పలికారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. ఏర్పాట్లను ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు వవెంకటస్వామి, సుదర్శనం నాయుడులు పర్యవేక్షించారు.

## ఇంటింటికి పెన్షన్లు : నిరుపేదల సంతోషం



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త** గత పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసి పరిపాలన అప్పగించినా ఎంతో అనుభవమున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అప్పుల నుంచి ఆర్థిక ప్రగతి వైపు ఏడాదిన్నరలో పరుగులు తీయించారని పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ అన్నారు. బుధవారం 19వ వార్డులో ఇంటింటికి పొద్దుపొడవక ముందే వెళ్లి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను అందించారు. ఆయన పెన్షన్ దారులతో మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా నిరుపేదలకు అందించే పెన్షన్లకే మొదటి ప్రాధాన్యత ఇచ్చి అందిస్తున్నారని ఆయన అన్నారు. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి నిరుపేదల సంక్షేమాన్ని కాంక్షించి వివిధ సమస్యలతో ఇబ్బందులుపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు.గాదిపాకుల గోపి పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహీ సేవా: మెడికల్ క్యాంపు




**శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని ఎంజిఎం ఆసుపత్రి నిర్వాహకులు గుద్దూరు మయూర్ సౌజన్యంతో మున్సిపల్ క మిషనర్ భవాని ప్రసాద్ 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమాల్లో భాగంగా ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఎంజిఎం ఆసుపత్రి, జూనియర్ కళాశాల,పాఠశాల భాగస్వాములౌతున్నారు.ఈ నేపధ్యంలో బుధవారం నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో కమిషనర్ భవాని ప్రసాద్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్‌లు హాజరయ్యారు. ఈ మెడికల్ క్యాంపులో 150మంది పారిశుధ్య కార్మికులు,వైద్యసిబ్బందికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందించారు.ఈ సందర్భంగా విజయకుమార్, కమిషనర్ మాట్లాడుతూ ఎంజిఎం నిర్వాహకులు మయూర్ చిన్న వయస్సులోనే సేవా కార్యక్రమాలకు ముందు వరుసలో ఉంటున్నారన్నారు. డైరెక్టర్ మయూర్ మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో ఎన్‌టిఆర్ వైద్యసేవల ద్వారా అన్ని సేవలను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ వైద్యశిబిరంలో ఆసుపత్రిలోని డాక్టర్లు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి పూజలు



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి హౌసింగ్ బోర్డు శాఖ అధికారి అజయ్‌జైన్ కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. ఆయన కుటుంబసభ్యులతో రాగా దక్షిణ గోపురం వద్ద వారికి ఆలయ ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఎపిఆర్ఓ రవిలు స్వాగతం ఏర్పాటు చేసారు.వేదపండితులతో స్వాగతం పలికారు. వారితో పాటు టూరిజం శాఖ ఆశోక్ వారి సిబ్బంది స్వాగతం పలికారు.ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్నారు. వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, మోహన్‌లు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

## బిసి రైతులంటే ఇంత అలుసా?



**తొట్టంబేడు, అక్టోబర్ 1 ప్రభాతవార్త** తొట్టంబేడు మండలం బోనుపల్లిలో విద్యుత్‌శాఖాధికారుల తీరుపై బిసి రైతులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం కొందరు రైతులు విద్యుత్‌శాఖ బిసి రైతుల పంటపొలాల మధ్య విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయటం పై అభ్యంతరం చెబుతున్నారు .వివరాలు పరిశీలిస్తే బోను పల్లి గ్రామంలో కొం దరు బిసి రైతులు ఉన్నారు. విద్యుత్‌శాఖ అధికా రులు 11కెవి లైన్లు ఏర్పాటు చేస్తుండగా రైతులు తమ పంట పొలాల్లోంచి కాకుండా పక్కన నుంచి ఏర్పాటు చేసుకోమని సూచించారు.అయితే విద్యుత్‌శాఖాధికారులు ఖాతరు చేయక తమ పంటపొలాల్లోంచే విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తామనటం దారుణమన్నారు.గ్రామానికి చెందిన రైతులపై ఆ గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుని దౌర్జన్యాలు పెచ్చుపెరిగిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా శాసనసభ్యుడు బోను పల్లి నాయకుని ఆరాచకాలపై స్పందించి నిరుపేదలైన బిసి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## జిఎస్‌టిపై దేశం నాయకుల ప్రచారం



**తొట్టంబేడు,అక్టోబర్ 1 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్‌టికి సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించుటకు ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు సూచనలతో శ్రీకాళహస్తికి చెందిన తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్‌రావు జయరామారావువీధిలో ప్రచారం చేపట్టారు. బుధవారం అవగాహన సదస్సు ను నిర్వహించారు.పెద్ద పెద్ద బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కార్యక్రమాలను చేపట్టారు.గతంలో 4 శ్లాబుల్లో ఉన్న జిఎస్ఇని ప్రస్తుతం రెండు శ్లాబులుగా విభజించారన్నారు. కొన్ని వస్తువులపై జిఎస్‌టిని లేకుండా చేసారన్నారు. ప్రజలు నిత్యం ఉపయోగించే వస్తువులు ధరలు తగ్గాయన్నారు, వన్నెకుల క్షత్రియ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్‌రవి బీమాల భాస్కర్‌ముదిరాజ్, మునిరాజాయాదవ్,కోట చంద్రశేఖర్, సయ్యద్ చాంద్‌బాషా, మణి, సంజాకులమురళీకృష్ణగాజులభగత్,గంగపల్లిరమేష్,కృష్ణమూర్తి,భాస్కర్,కిరణ్‌కాలేషా,ముని పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం

**వడమాలపేట, అక్టోబరు 1 ప్రభాతవార్త:** జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా పుత్తూరు ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ వారు బుధవారం ఎస్వీపురం టోల్ ప్లాజాలో నిర్వహించిన శిబిరం విజయవంతమైంది. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోనేటి రవిరాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయశ్రీబ్లడ్‌బ్యాంకుతిరుపతిక్యాంపునిర్వహించారు.21 మంది రక్తదానం చేశారు. రవిరాజు మాట్లాడుతూ ప్రతి మానవుడు జీవితంలో రెండు దానాలు చేయాలన్నారు. అలాగే అన్నదానం, రక్తదానం మొదటిది సాటి మనిషి కడుపు నింపితే, రెండవది సాటి మనిషి ప్రాణాలు నిలబెడుతుందన్నారు. ముఖ్య అతిథిగా ఐటీ మేనేజర్ శరత్ జిత్‌సింగ్, అతిథిగా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అమిత్‌యాదవ్, టోల్‌మేనేజర్ ధర్మపాల్‌యాదవ్,షిఫ్ట్‌మేనేజర్స్ దొమ్మరాజు,సుమన్ రాజు, మధు, ఆస్పత్రి మేనేజర్ హరికృష్ణ, యస్వంత్ పాల్గొన్నారు.

## చెరకు పంటకు మద్దతు ధర కల్పించండి



**పాలసముద్రం:అక్టోబర్ 1 ప్రభాతవా ర్త**
పాలసముద్రం మండలం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మరియు సిమెంట్ రోడ్ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ కి కార్వేటి నగరం, ఎస్‌ఆర్ పురం , పాలసముద్రం మండలాలకు చెందిన చెరుకు పంట పండించే రైతులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయంలో పంట దిగుబడి సరిగా రాకుండా పండిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా రైతులు అప్పుల ఊబిలో చిక్కుకొని వ్యవసాయం కనుమరుగవుతున్న తరుణంలో ఇంకా కొంతమంది రైతులు ఎక్కడో చిన్న ఆశతో చెరుకు పంట పండిస్తున్నారు. పండించిన పంటను సకాలంలో తోలుకోవడానికి ప్రభుత్వానికి సంబంధించిన చెరకు ఫ్యాక్టరీలు అన్ని మూతపడడంతో విదిలేని పరిస్థితిలో ఎస్‌ఆర్ పురం మండలంలోని ఎస్ ఎన్ జి షుగర్ ఫ్యాక్టరీ ప్రకటించిన మూడు వేల రూపాయలకే రైతులు చెరకును సరఫరా చేస్తున్నారు. పక్క రాష్ట్రమైన తమిళనాడులో ఒక టన్నుకు 4000 రూపాయలు ఇస్తుంటే ఇక్కడ వీరు 3000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఒక సంవత్సరం రోజులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక పోవడంతో చెరకు పంట కూడా కనుమరుగవుతున్నది. ఈ పంట కూడా పూర్తిగా కనుమరుగు కాకముందే ప్రభుత్వం స్పందించి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించిన ఆదుకున్న విధంగా చెరుకు పంట రైతులకు కూడా గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

## భూముల రీ సర్వే పకడ్బందీగా నిర్వహించుకోండి : తహసీల్దార్



**సత్యవేడు, అక్టోబరు 1 ప్రభాతవార్త:** సత్యవేడు మండలం లోని శ్రీసిటీ పరిధిలో చిన్నపాటిపాకం సచివాలయం వద్ద స్థానిక సర్పంచ్ గోవిందస్వామి ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజశేఖర్ అధ్యక్షతన వ్యవసాయ భూముల రీ సర్వే పై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వ్యవసాయ భూముల రీ సర్వే ద్వారా వ్యవసాయ భూములు సరిహద్దులు నిర్ధారించి ఆన్‌లైన్ చేయబడతాందన్నారు. ఈ సర్వే ద్వారా భూమి హక్కుదారులు వారి భూమిని కచ్చిత సరిహద్దులతో పొందవచ్చునన్నారు. రీ సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డీటీ త్యాగరాజు, మండల సర్వే, విలేజీ సర్వేయర్ మురళి, ఎంఎస్‌వో మోహన్ కుమార్, వీఆర్‌వో రమేష్, వీఆర్‌ఏ ఏసు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని ఒకరు మృతి



**విజయపురం, అక్టోబరు 1 ప్రభాతవార్త:** ఓ ప్రైవేటు బస్సు ఢీకొని రాజయ్య(80) అనే వృద్ధుడు మృతి చెందిన సంఘటన బుధవారం తిరుత్తణి-నాగలాపురం రోడ్డుపై ఆమెగుంట వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... నాగలాపురం నుంచి తిరుత్తణి వైపు వెళుతున్న ఓ ప్రైవేటు బస్సు ఆమెగుంట వద్ద డ్రైవర్ అదుపు తప్పి వదలడంతో బస్సు కోసం వేచి ఉన్న వృద్ధుడిని ఢీకొనింది. దీంతో తలకు బలమైన గాయాలు తగలడంతో 108 వాహనం ద్వారా తిరుపతికి తరలిస్తుండగా మార్గమ ధ్యంలోని మృతి చెందాడని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## శ్రీ మహిషాసుర మర్దిని అలంకరణలో శ్రీ ద్రౌపదీదేవి



**పుత్తూరు రూరల్, అక్టోబరు 1 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలో వెలసిన శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల, స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ ద్రౌపదీదేవి అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దిని అలంకరణలో అలంకరించారు. ఉదయం ఆలయంలోని మూల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, అలంకరణలు చేశారు. ఉభయ దాతలుగా పుత్తూరు పట్టణానికి చెందిన బిల్డింగ్ కాంట్రాక్టర్ బి.కె.వనిత, బి.ఏ.కేశవరామ్ వ్యవహరించారు. ఆలయకోవిల్‌కార్ సాల్వాకం కిష్టప్ప మొదలి, మున్సిపల్ మాజీ చైర్మన్ యుగంధర్, ఆలయ పూజారి సి.మోహన్, టి.వి.రమేష్ గురుకుల్‌పాల్గొన్నారు.

## పుత్తూరు మండలంలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**పుత్తూరు రూరల్, అక్టోబరు 1 ప్రభాతవార్త:**
నగరి నియోజకవర్గ శాసన సభ్యుడు గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజిమాధవయ్య సూచనలతో పుత్తూరు మండలం కేబీఆర్ పంచాయతీలో ఎన్‌టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ, పుత్తూరు మండలప్రధాన కార్యదర్శి వెంకటేష్,పరమేశ్వరమంగళం సింగిల్‌విండో అధ్యక్షుడు మోహన్ రాజు, యూనిట్ ఇన్‌చార్జి వెంకటరమణ రాజు, బూత్ ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం, గ్రామ కమిటీ అధ్యక్షులు నరసింహులు, సొరకాయలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే పుత్తూరు మున్సిపాలిటీ 1వ వార్డు మిట్టపల్లూరు, కొత్త తిమ్మాపురం గ్రామాల్లో వృద్ధులకు, వికలాంగు లకు, వితంతవులకు, ఒంటరి మహిళలకు సామాజిక పింఛన్లు వన్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, చిత్తూరు పార్లమెంట్ బీసీసెల్ అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి పంపిణీ చేశారు.

## ఆర్‌సి నింద, ఆరోపణలు మానుకో...



**తిరుపతి హెల్త్, అక్టోబర్ 1, ప్రభాతవార్త**రాజకీయ ప్రబలం కోసం ఇతరులపై మాటలతో అబద్ధపు మాటలతో నింద ఆరోపణలు చేసి విధానాన్ని మానుకోవాలని వైసిపి నేత శేఖర్ రెడ్డి హితవు పలికారు. లేనిపక్షంలో తనపై చేసిన అబద్ధపు ఆరోపణలు అవాస్తవముని తాను కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధమని, నిరూపణకు నువ్వు సిద్ధమ అంటూ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణకు వైసిపి నేతశేఖర్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం ప్రెస్ క్లబ్ జరిగిన విలేకరులలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఆర్‌సి అరాచకలకు సంబంధించిన ఫోటోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్ పల్లి మారుతి నగర్‌లోని స్మశాన వాటికను కబ్జా చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన నీవు నాభి ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. స్మశానం కబ్జాపై స్థానిక ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతుంటే దానిపై మాట్లాడకుండా తనపై తప్పుడు ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. డిప్యూటీ మేయర్ ఎన్నికపై ఢిల్లీ కేంద్రంగా మహిళా కమిషన్, ఎస్సీ ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్ విచారణ చేస్తోందని, పదవీ విరమణ అయిన తర్వాత కూడా ఆర్సి మునికృష్ణకు జైలు శిక్ష తప్పదు అన్నారు.

## స్విమ్స్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం



**తిరుపతి హెల్త్, అక్టోబర్ 1, ప్రభాతవార్త**శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ బ్లడ్ నెంటర్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతిలో బుధవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరంను నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు.జాతీయ సంస్కృత విశ్వవిద్యా లయం, తిరుపతి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. బాల దత్తత్రేయులు అభ్యర్ధన మేరకు నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంకు అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది ఈ శిబిరానికి స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసినట్లు తెలిపారు.సిమ్ బ్లడ్ సెంటర్ విభాగాధిపతి డా శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో బ్లడ్ బ్యాంక్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొని 20 మందికి బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించగా అందులో 14 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.డా ప్రవీణ్, డా. జయశ్రీ, నర్సులు స్టాఫ్ నర్సు శ్రీమతి ఇందిరమ్మ టెక్నిషియన్లు శ్రీమతి రెడ్డి కుమారి, మంజునాధ్ ఎం.ఎస్ డబ్ల్యూబి. శ్రీదేవి, తదితరలు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను తాను కబ్జా చేసినట్టు ఆధారాలు చూపాలి



**తిరుపతి హెల్త్, అక్టోబర్ 1, ప్రభాతవార్త** ఎంఆర్ పల్లి వద్ద స్మశాన వాటికను తాను కబ్జా చేస్తున్నట్టు మోపిన నిందలకు ఆధారాలు చూపాలని, లేకుంటే శనివారం 18వ డివిజన్ కార్పొరేటర్ భర్త శేఖర్ రెడ్డి ఇంటి ముందు టెంట్ వేసి నిరసన చేస్తానని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్. ఆర్ సి మునికృష్ణ స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో పట్టాలు పొందిన శ్రీనివాసులు నాయుడు, నాగరత్నమ్మ, భాస్కర్ నాయుడు అనే వ్యక్తులు తన వద్దకు రావడం వాస్తవమేనని, అయితే సదరు వారు తీసుకువచ్చిన పట్టా భూమికి సంబంధించి రెవెన్యూ అధికారులను కలవాలని సూచించానన్నారు. ఎంఆర్ పల్లిలోని స్మశాన వాటిక భూమిని కాపాడాలని ఉద్దేశంతో నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్యను కలిసి వినతి పత్రాన్ని ఇచ్చి, స్మశాన వాటికకు రూ.20 లక్షల రూపాయలతో ప్రహరీ గోడను నిర్మించడానికి పనులు ప్రారంభించామన్నారు.సమావేశంలో రామచంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎస్వీఎం శ్రీధర్, కొట్టే హేమంత్, గంగులయ్య, సుబ్బు యాదవ్ పాల్గొన్నారు.

## మహిషారసుర మర్దినిగా దక్షిణ కాళీమాత



**శ్రీకాళహస్తిరూరల్,అక్టోబర్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలం వేడాం గ్రామంలో వెలసిన దక్షిణ కాళీమాత అమ్మవారికి విజయదశమి సందర్భంగా మహిషాసుర మర్థిని అలంకారం నిర్వహించారు. సాధారణంగా ఈ ఆలయానికి తమిళనాడు, కర్నాటకల నుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతారు. నవరాత్రి ఉత్సవాలకు శ్రీకాళహస్తి పట్టణం నుంచి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరై పూజలు జరుపుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసారు.

## దుర్గమ్మకు సారె అందించిన ఇఓ



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం విజయదశమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకాలంకారం నిర్వహించారు. వేకువ జామున ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి అమ్మవారికి సారె అందించారు. ఆలయ పూజా రి తులసీ శర్మ,దక్షిణామూర్తి పూజలు జరిపారు.పూజల్లో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. దశమిఅత్యధికంగా భక్తులు పాల్గొనటంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు

## ఆందోళన బాటలో ఉపాధ్యాయులు



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త** ఈ నెల 7న విజయవాడలో జరిగే ఫ్యాప్టో సంఘ మహాధర్నాను విజయవంతం చేయాలని బుధవారం ఇక్కడి బాబూ అగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాల అవరణలో జరిగిన ఫ్యాప్టో డివిజన్ సమావేశం తీర్మానించింది. డివిజన్ ఇన్‌చార్జి బి.మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులు ఎదురొం టున్న పలు సమస్యలపై చర్చించారు.ఈ నేపథ్యంలో ఈ నెల 7న విజయవాడలో పోరుబాట ధర్నా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల్ని సమీకరించుటకు చైతన్య పరచుటకు డివిజన్ స్థాయి స మావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఎ .ఈ సమావే శంలో డివిజన్ ఫ్యాప్టో నాయకులు తీగల వెంకటయ్య, దేవేంద్ర,పెరిమిడి వెంకటాద్రి, సుధాకర్, భారతి, గుమ్మడి మురళి, ఉదయకుమార్, గోపాలకృష్ణ, గురు నాథం, ఆర్.గోపాల్, గుర్రప్ప, సురేంద్ర, గోపి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని వృద్ధుడు మృతి

**పాకాల, అక్టోబర్ 1, ప్రభాతవార్త** బస్సు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన బుధవారం మధ్యాహ్నం పాకాల మండలంలో చోటుచేసుకుంది.పాకాల మండలం మొగరాల గ్రామ పంచాయతీ కృష్ణాపురం గ్రామానికి చెందిన రఘునాదయ్య (63) దామలచెరువు హైస్కూల్ గెట్ వద్ద చిత్తూరు కడప జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా చిత్తూరు నుండి పీలేరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ఘటనలో రఘునాథయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద అందుకున్న వెంటనే పాకాల సీ.ఐ సుదర్శన్ ప్రసాద్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుపతి డివిజన్

## సిద్ధిధాత్రి అలంకరణలో నవమ దుర్గ




**చంద్రగిరి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** సిద్ధిధాత్రి అలంకరణలో నవమదుర్గ భక్తులకు దర్శనమిచ్చారు. తొండవాడ పంచాయతీలోని శ్రీ ఉగ్రప్రత్యంగిరా కాళిపీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పీఠాధిపతి సూరీ స్వామి వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 6 గంటల నుండి 7.30 గంటల గంటల వరకు అమ్మవారికి అభిషేకం జరిపించారు. తదుపరి 9 గంటల నుండి 12 గంటల వరకు సిద్ధిధాత్రి హోమం నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తి వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణలతో దేదీప్యమానంగా ముస్తాబు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

## చిన్నమస్తాదేవి అలంకరణలో మరకతశక్తి కాళీదేవి



**రామచంద్రాపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** రాయలచెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీశక్తి పీఠంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం చిన్నమస్తాదేవి అలంకరణలో మరకతశక్తి కాళీదేవి భక్తులకు దర్శనమిచ్చారు. కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరనంద మహాభారతి స్వామి పర్యవేక్షణలో పీఠాధీశ్వరి రమ్యానంద భారతి అమ్మవారి వారికి వివిధ రకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం నూతన పట్టు వస్త్రాలు, పలురకాల పుష్పాలతో అమ్మవారిని చిన్నమస్తాదేవిగా తీర్చిదిద్దారు. పీఠంకు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో మాతాజీ వారిచే శ్రీమరకతశక్తి కాళీదేవికి దర్బార్ సేవ నిర్వహించారు.

## తిరుపతిలో యువి స్పేస్ స్టేషన్ ప్రారంభం




**తిరుపతి విద్య, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** అల్ట్రావయోలెట్ తమ జాతీయ కార్యకలాపాలను విస్తృతం చేసింది, దేశవ్యాప్తంగా 26 నగరాల్లో తమ కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తుంది అందులో భాగంగా తిరుపతిలో యువి స్పేస్ స్టేషన్‌ను ప్రారంభించినట్లు ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గజానన్ తెలిపారు.స్థానిక రేణిగుంట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన యువి స్పేస్ స్టేషన్ ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ డీలర్ ఎస్ఎన్ ఆటోతో భాగస్వామ్యం చేసుకుని ప్రారంభించిన యువి స్పేస్ స్టేషన్, వినియోగదారులకు అల్ట్రావయోలెట్ మోటర్ సైకిళ్ళు,ఎక్స్ 47, ఎఫ్77 మ్యాచ్ 2, ఎఫ్ 77 సూపర్ స్ట్రీట్‌లను ప్రత్యక్షంగా వీక్షించటానికి, సమగ్ర అనుభవాన్ని పొందటానికి సహాయపడుతుందన్నారు.యువి స్పేస్ స్టేషన్ ఒక 3ఎస్ సౌకర్యం.టెస్ట్ రైడ్ అనుభవం, అమ్మకాలు,సేవ వివిధ రకాల మోటర్ సైకిల్ ఉపకరణాలతో సహా అన్నీ ఒకే చోట అందిస్తూ లీనమయ్యే అనుభవాలను అందించడానికి ఇది రూపొందించబడిందని తెలిపారు.అల్ట్రావయోలెట్ తాజా ఆవిష్కరణ , ఎక్స్ 47 క్రాస్‌ఓవర్ ప్రపంచంలోనే మొట్టమొదటి కెమెరా, రాడార్ అనుసంధానిత మోటర్ సైకిల్ ఇది ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ఆన్‌బోర్డ్ ఛార్జర్‌ను కూడా పరిచయం చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంస్థ డీలర్ ప్రిన్సిపల్ సుధాకర్.ఎన్,ఆ సంస్థ ప్రతినిధులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రావణ్ కుమార్‌కు డాక్టరేట్



**తిరుపతి విద్య, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** స్థానిక శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో గణిత విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ వాటంబేడు శ్రావణ్ కుమార్ కు తమిళనాడు చిదంబరంలోని అన్నామలై వర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది.ఆయన అధ్యాపకులు కే ఇలన్గోవన్,సి నాగేశ్వరనాథ్ పర్యవేక్షణలో ప్రొపగేషన్ ఆఫ్ వేవ్స్ ఇన్ ట్రాన్స్పరెన్సీ ఐసోట్రోపిక్ పోరోఈలాస్టిక్ సాలిడ్స్ ( ఐసోట్రోపిక్ పోరోఈలాస్టిక్ ఘనపదార్థాలలో తరంగాల ప్రసారం) అనే అంశపై పరిశోధనా పత్రాలు సమర్పించారు.

## ట్రాక్టర్ యజమానుల అవగాహన సదస్సు



**సత్యవేడు, అక్టోబరు 1 ప్రభాతవార్త:** జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి వర్గాల వారికి ప్రయోజనం అపారమని నాయుడుపేట జీఎస్టీ అడిషనల్ కమిషనర్ మురళీకృష్ణ అన్నారు. బుధవారం సత్యవేడు మండలం మదనంబేడులో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ జరిగింది. ముఖ్య అతిథులుగా టీడీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సుందరరామిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పరమశివం, దాసుకుప్పం సర్పంచ్ రవిరెడ్డి, లోకయ్యరెడ్డి, వ్యవసాయశాఖ ఏడీ సుబ్రహ్మణ్యం, మండల పరిషత్ పరిపాలనాధికారి త్రివిక్రమరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎస్టీ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల వచ్చే ప్రయోజనాలను ప్రజలకు వివరించడానికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఏవో మురళి ఆధ్వర్యంలో మదనంబేడు, అంకమ్మ ఆలయంప్రాంగణం నుంచి ప్రారంభమైన ట్రాక్టర్ల ర్యాలీ వెంకటరాజుల కండ్రిగ గ్రామం అరుంధతివాడ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఏడీ అప్సర్ సయ్యద్, సిరుణం బుదూరు వెటర్నరీ రేఖ, సింగిల్‌విండో చైర్మన్ మోహన్, టీడీపీ నేతలు శివానందం,షణ్ముగం,ఆనంద, శశిమోహన్ నాయుడు, ధనశేఖర్, పలువురు ట్రాక్టర్ల యజమానులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సదస్సు



**సత్యవేడు, అక్టోబరు 1 ప్రభాతవార్త:** జీఎస్టీ తగ్గింపు వల్ల అన్ని వర్గాల వారికి ప్రయోజనం చేకూరుతుందని సత్యవేడు టీడీపీ సమన్వయకర్త శంకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నారాయణవనంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథులుగా డీసీసీ బ్యాంకు చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే హేమలత, చందన స్రవంతి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ గణనీయంగా తగ్గించడం వల్ల అనేక వస్తువుల ధరలు తగ్గాయన్నారు. ఇందు వల్ల ప్రతి కుటుంబానికి నెలకు 15 నుంచి 20 వేల వరకు లబ్ధి చేకూరే అవకాశం ఉందన్నారు. ఇంకా పాత ధరలకే వస్తువులు అమ్మితే జీఎస్టీ అధికారులకు నేరుగా ఫిర్యాదు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గిరిబాబు, నేతలు సతీష్ నాయుడు, పద్మనాభరాజు, శివకుమార్ నాయుడు, సత్యవేడు, కోవనూరు సింగిల్‌విండో చైర్మన్‌లు మోహన్, ప్రకాష్ నాయుడు, స్థానిక నేతలు పలువురు పాల్గొన్నారు.

## సింగిల్‌విండో చైర్మన్‌గా షణ్ముగం పదవీప్రమాణం



**సత్యవేడు, అక్టోబరు 1 ప్రభాతవార్త:** సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం సింగిల్‌విండో చైర్మన్‌గా షణ్ముగం పదవీ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. బుధవారం నారాయణవనం సింగిల్‌విండో కార్యాలయంలో టీడీపీ నియోజకవర్గ కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి, డీసీసీ బ్యాంకు చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి సమక్షంలో టీడీపీ మండల అధ్యక్షుడు గిరిబాబు పర్యవేక్షణలో సింగిల్‌విండో చైర్మన్‌గా షణ్ముగంతో పదవీ ప్రమాణం చేయించారు. చైర్మన్‌తో పాటు సభ్యులుగా విజయకుమార్, పొన్నుస్వామి పదవీ ప్రమాణం చేయడం జరిగింది. పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా యాదవ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే హేమలత, చందన, స్రవంతి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూరపాటి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీలో అంకితభావంతో పని చేసే వారికి గుర్తింపు తప్పకుండా ఉంటుందన్నారు.అంతకు ముందు సింగిల్‌విండో కార్యాలయానికి నేతలు చేరుకోగానే స్థానికనాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పలువురు నేతలను గజమాలతో సత్కరించారుటీడీపీ నేతలు సతీష్‌నాయుడు, పద్మనాభ రాజు, శివకుమార్ నాయుడు, సత్యవేడు, కోవనూరు సింగిల్‌విండో చైర్మన్‌లు మోహన్, ప్రకాష్ నాయుడు, స్థానికనేతలు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రంగానికి అధిక ప్రయోజనం



**విజయపురం, అక్టోబరు 1 ప్రభాతవార్త:** జీఎస్టీ తగ్గింపు ద్వారా వ్యవసాయ రంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి రజనీకుమారి తెలిపారు. బుధవారం మండలంలోని విజయపురం, కోసలనగరం రైతు సేవా కేంద్రాల వద్ద జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రంగానికి చేకూరే ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు సంబంధిత అధికారులు వ్యవసాయ పనిముట్లు, పరికరాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారితో పాటు ఎంపీడీవో రాజేంద్ర, ఎంపీపీ మంజు బాలాజీ, పశు వైద్యాధికారి శివకుమార్, టీడీపీ సీనియర్ నాయకుడు ముని భాస్కర్‌రాజు, కోసల నగరం మాజీ సర్పంచ్ చెంచు వరప్రసాద్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 3న ప్రసన్న వెంకటేశ్వరునికి కల్యాణోత్సవం

**వడమాలపేట, అక్టోబరు 1 ప్రభాతవార్త:** వడమాలపేట మండలంలోని అప్పలాయగుంటలో అభయ హస్తంతో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం అక్టోబరు 3న వైభవంగా నిర్వహించనున్నారు.శుక్రవారం స్వామివారికి శ్రావణ నక్షత్రం రోజున ఆనవాయితీగా కల్యాణోత్సవం జరుగుతుంది. కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులు 300 చెల్లించి పాల్గొనవచ్చని ఆలయ ఈవో వేణుగోపాల్ ఓ ప్రకటనలోతెలిపారు.కల్యాణోత్స వంశుక్రవారంఉదయం10గంటలకుప్రారంభమవుతుందనిఆయనతెలిపారు.

## మహిషామర్ధని అలంకారంలో ముత్యాలమ్మ



చిల్లకూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తూర్పు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి బుధ వారం ఉదయం గణపతి పూజ చండీ పారాయణం నవగ్రహ మండ పారాధన చండీ హోమం నిర్వహించారు. సాయంత్రం సహస్రనామార్చన సామూహిక లక్ష కుంకు మార్చన సాయంత్రం మహిషాసుర మర్దని అలంకారంలో ముత్యాలమ సింహ వాహనంపై కొలువదిరి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అర్ధరథంపై మాడవీధుల్లో మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమా లకు ఉభయ దాతలుగా కురుకొండ గ్రామానికి చెందిన మమ్మారెడ్డి గోపాల్ రెడ్డి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలు తిప్పగుంటపాలెం గ్రామానికి చెందిన చిట్టమూరు శ్రీనివాసరెడ్డి ఉమామహేశ్వరి దంపతులు వ్యవహరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ చైర్మన్ కందల అర్చన, ఈవోలు కె.నవీన్ కుమార్, రవి కృష్ణ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# గూడూరు డివిజన్

## శ్రీమధుర మీనాక్షి అలంకారంలో కన్యకా పరమేశ్వరి





సూళ్లూరుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త: కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవ రాత్రులలో భాగంగా అమ్మవారు బుధవారం శ్రీ మధుర మీనాక్షి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా దసరా సందడి ఫన్ గేమ్ షోను ఆద్యంతం హాస్యంతో రక్తి కట్టించారు. ఈ కార్యక్రమానికి ఆలపాటి బాలాజీ, కుప్పం దిలీప్‌కుమార్, కె.గోపీ రూపకల్పన చేశారు. శ్రీశైలం శ్రీకాంత్, లీలారాణి, దరిశి రమేష్, చేగు వెంకటరమణయ్య, వెంకట సుభాషిణి, ముంజులూరు వినయసాగర్ దంపతులు ఉభయకర్తలుగా ఉన్నారు. అన్నదాన కార్యక్రమానికి పి.అమర్‌నాథ్ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. దేవస్థాన అధ్యక్ష కార్యదర్శులు కాకి శ్రీరామమూర్తి, పైడిమర్రి కిషోర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## నౌక కేంద్ర భూములు పరిశీలన



వాకాడు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: మండలంలోని తూపిలిపాలెం గ్రామంలోని బుధవారం గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఆధ్వర్యంలో ఢిల్లీ నుండి నవీన్ బృందం నౌక కేంద్ర భూములను పరిశీలించారు. తుపిలిపాలెం స్వర్ణముఖి సముద్ర తీరాన ఉన్న భూములతో పాటు, ఆ పరిసర ప్రాంతాలలో సర్వే మ్యాప్ ద్వారా నౌక కేంద్ర బిల్డింగ్ స్థల పరిశీలన భూములపై సంబంధించిన సర్వేయర్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకుని, మ్యాప్ లోని సర్వేను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ప్రాంతంలో ఉండవలసినటువంటి సదుపాయాలు గూడూరు సబ్ కలెక్టర్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో సంబంధించిన నౌక కేంద్ర నివేదికను సెంట్రల్ ఇండస్ట్రియల్ సిబ్బంది పరిశీలిస్తామన్నారు. ఢిల్లీ బృందావెంట గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, వాకాడు తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, డిప్యూటీ తాసిల్దార్ రఫీ, మండల సర్వేయర్ శకుంతల, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, వీఆర్వో శ్రీనివాసులు, వివిధ శాఖల సిబ్బంది, ఢిల్లీ నవీన్ బృందం తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ ఆవిష్కరణ



కోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త: కూటమి నేతల దాడుల నేపథ్యం లో వైసీపీ కార్యకర్తలకు డిజిటల్ బుక్ అండగా ఉంటుందని వైసీపీ కోట మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం కోట మండలం విద్యా నగర్ లోని నేదురుమల్లి కళాభవన్ లో వైసీపీ డిజిటల్ బుక్‌ను మండల వైసీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి పాలన కారణంగా వైసీపీలో ఎవరు నష్టపోతున్నారో, తప్పుడు కేసులకు బలవుతున్నారో అలాంటి నాయకులు, కార్యకర్తలకు డిజిటల్ బుక్‌ను పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల ప్రారంభించారని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాన్ని, అరాచకాలను డిజిటల్ బుక్ ద్వారా లాగిన్ అయ్యి ఫిర్యాదులను అప్‌లోడ్ చేయాలన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అన్యాయాన్ని గురించి వివరాలు, ఫొటోగ్రాఫ్ ఆధారాలు, ఇంకా ఏదైనా ప్రూఫ్ ఉంటే నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జాయింట్ సెక్రటరీ పాదర్తి రాధాకృష్ణారెడ్డి, వేమారెడ్డి షనీల్‌రెడ్డి, చంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పాముల సురేంద్ర, మహిళా నాయకురాలు సుధారెడ్డి, విజయసారథిరెడ్డి, నాగరాజు, మునికుమార్, మస్తాన్‌బాషా, పరంధామయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ బుక్‌లో నమోదు చేయండి : వెందోటి



బాలాయపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త: కూటమి నాయకుల అరాచకాలను డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలని వైసిపి మండల కన్వీనర్ వెందోటి కార్తీక రెడ్డి తెలిపారు. మండలంలోని వికలాంగు కొత్తపాలెం గ్రామంలో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన డిజిటల్ బుక్ కడప మండలంలోని పిగిలాం కొత్తపాలెం గ్రామంలో డిజిటల్ బుక్ కరపత్రాలను ఆవిష్కరించారు. తమపై దాడులు చేసిన వారు వివరాలను డిజిటల్ బుక్ లో నమోదు చేస్తే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారిపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు బోయిన గోపాల్ యాదవ్, గుర్రం రామ్మూర్తి, సర్వేపల్లి సురేష్, రామ్ తులసి, సముద్రాల శంకరయ్య, కృష్ణయ్య, వెంకటరమణారెడ్డి,ప్రసాద్ రెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు భరోసా వైసీపీ డిజిటల్ బుక్



సూళ్లూరుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త: రాష్ట్రంలోని వైసీపీ కార్యకర్తలకు, సామాన్య ప్రజలకు వైసీపీ ఆధ్వర్యంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ భరోసాలాంటిదని సూళ్లూరుపేట ఎంపిపి అల్లూ రు అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్‌ను పార్టీ కార్యకర్తల సమక్షంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వలన గాని, అధికారుల వలన గాని ఏదయినా సమస్యలు వచ్చినప్పుడు దాన్ని డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు జెట్టి వేణు యాదవ్, చిన్ని సత్యనారాయణ, మీజూరు రామకృష్ణారెడ్డి, అలవల సురేష్, బందిలి మహేష్, అయితా శ్రీధర్, చిలకా యుగంధర్, తుపాకుల ప్రసాద్, మల్లి శ్రీనివాసులు, మాదరపాక సురేష్, మలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల



వెంకటగిరి, అక్టోబర్ 1 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదల సంక్షేమం కోసం ప్రతి నెల ఒకటో తేదీ పెన్షన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని 19వ వార్డు గట్టి వెంకటగిరి పట్టణంలోని 19వవార్డు జెట్టిపాలెంలో ఎమ్మెల్యే పెన్షన్లను పంపిణీ చేశారు. దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కోసం పెన్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. పేదల ముఖంలో ఆనందం చూసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పునుకోటి విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, నాయకులు సత్యనారాయణ, ఆనంద్, మల్లారం బాబు, చెంగారావు, వెంకట ముని, రాము తదితరులు పాల్గొన్నారు.

## పూజలు నిర్వహించిన రాజవంశస్తులు



వెంకటగిరి, అక్టోబర్ 1 ప్రభాతవార్త: రాజాల భవనంలో పురాతన కత్తులు, తుపాకులు, ఇతర ఆయుధాలకు పూజలు నిర్వహిం చారు. రాజవంశస్తులైన వెలు గోటి సర్వజ్ఞ కుమార యాచేంద్ర, 34 తను వెలుగోటి సమర్థ రాజగోపాలకృష్ణ యా చేంద్ర పూజలు నిర్వహించారు. ఆయుధాలను ఉంచి వాటికి పూజలు చేశారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి సిడిపిఓ

బాలాయపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త: ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందు ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు ఈనెల 15వ తేదీ లోపల అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ శంషాద్ బేగం తెలిపారు. డక్కిలి మండలం లోని ఎం. వడ్డిపల్లి, బాలాయపల్లి మండలం పిగిలాం బొల్లవారిపాలెం, వెంకటగిరి మండలంలోని యాతలూరు 2, తిమ్మాయగుంట, పాతకోట, పూజారివీధి అంగన్వాడి కేంద్రముల నందు ఖాళీగా ఉన్న 7 అంగన్వాడి సహాయకుల పోస్టులకు దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు సిడిపిఓ శంషాద్ బేగం తెలిపారు.

## రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం



వాకాడు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ అన్నారు. బుధవారం వాకాడులో ఏవో దీప ఆధ్వర్యంలో తహశీల్దార్, ఎంపీడీవో, అగ్రికల్చరల్ సిబ్బంది కలిసి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై అవగాహన, ట్రాక్టర్ ద్వారా ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏవో దీప మాట్లాడుతూ గతంలో వ్యవసాయ ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలకు సంబంధించి 12 శాతం జీఎస్టీ నుండి 5 శాతం జీఎస్టీ మాత్రమే అని, అదేవిధంగా 12 రకాల బయో పెస్టిసైడ్స్ కూడా ఇందులోనే చేర్చడం జరిగిందన్నారు. మండల తహశీల్దార్ కార్యాలయం నుండి అశోక పిల్లర్ సెంటర్ వరకు ట్రాక్టర్‌తో ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో వెటర్నరీ ఏడి మంజుల, జీఎస్టీవో గూడూరు సర్కిల్ మునీశ్వరమ్మ, మండల పార్టీ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, రామలింగారెడ్డి, కోటారెడ్డి, గ్రామ వ్యవసాయ శాఖ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్‌రెడ్డిని కలిసిన కెఎస్ఆర్



పెళ్లకూరు అక్టోబర్ 1 ప్రభాత వార్త : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీ మిథున్ రెడ్డిని సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యతో కలిసి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి బుధవారం నాడు తిరుపతిలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై జరుగు తున్న అక్రమ కేసులు నేపథ్యంలోమాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన డిజిటల్ బుక్ ఆవిష్కరణ మొదలైన అంశాలు ఎంపీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా వారు పుష్ప గుచ్చాలతో అభినందించారు.

## జీఎస్‌టి తగ్గింపుపై రైతులకు అవగాహన



సూళ్లూరుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఇలుపూరు గ్రామంలో సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని స్థానిక వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం వ్యవసాయ పనిముట్లపై జీఎస్టిని 12 నుంచి 5 శాతానికి తగ్గించిన విషయా న్ని రైతులకు తెలియజేశారు. అలాగే వ్యవసాయానికి సంబంధించిన పరికరాలు, పనిముట్లు ధరలు తగ్గడం ద్వారా రైతులకు భారం తగ్గుతుందని చెప్పారు. అనంతరం ట్రాక్టర్లతో ర్యాలీ, వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఓ కాంచన, జీఎస్టి కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, వెటర్నరీ, మండల పరిషత్‌కు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



గూడూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త : చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని పేర్కొన్నారు. నూతనంగా మంజూరైన 4 వితంతువు పెన్షన్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో 24 సొసైటీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి, చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అల్లం కృష్ణయ్య, శ్యామల, శైలజ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం: కడివేటి



గూడూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన దినోత్సవం సందర్భంగా గూడూరులోని మెడిపల్స్ బ్లడ్ సెంటర్ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం కన్నా మిన్న అని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రగతి సేవా సంస్థ ఉపాధ్యక్షుడు బండి ధనుంజయ రెడ్డి, రమేష్ బేకరీ అధినేత రమేష్, కోట వెంకటేశ్వర్లు, అక్షయ్ రక్తదానం చేసిన అందరికీ అభినందనలు తెలియ జేశారు. అనంతరం మెడిపల్స్ బ్లడ్ సెంటర్ వైస్ చైర్మన్ వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ జాతీయ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం తమ సెంటర్ నందు నిర్వహించడం ఆనందదాయకమని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మామదూరు రాదయ్య, పి.డి. కరిముల్లా, వాచ్ షాప్ రాము, మెడిపల్స్ బ్లడ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



కోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త: మండలంలో బుధవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో విద్యుత్ సంస్థ అస్తవ్యస్థంగా మారిందని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేయడం ద్వారా ఆ భారాన్ని వినియోగదారులపై మోపారని, ట్రూ అప్ ఛార్జీల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం రూ.34 వేల కోట్ల భారాన్ని విద్యుత్ వినియోగదారులపై మోపారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై పడిన భారాన్ని తగ్గించడంతో పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నట్లు చెప్పారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

కోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త: కోట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో తొమ్మిది అంగన్ వాడీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హులైన వారు నుంచి దరఖాస్తులు చేసు కొవచ్చునని కోట ప్రాజెక్ట్ సిడిపిఓ,ఎన్. మునికుమారి తెలిపారు. ఆమె కోటలో విలేకర్లతో మాట్లాడారు. పోస్టుల వివరాలను వెల్లండించారు.కోట మండలం విద్యానగర్ జనరల్ మద్దాలి కండ్రిగ,బిసి,డి,కోట పిఎన్ఆర్ కాలనీ, కోట, హజరినవాడ, ఎస్‌సి.పోస్టులు జనరల్,వాకాడు మండలం పంబలి,బిసి,ఎ, చిట్టమూరు మండలంలో కుమ్మరిపాళెం బిసి.డి, బయ్యావారి కండ్రిగ, బిసి.బి. మొలకలపూడి, ఓసి,వాకాడు హరిజనవాడ, ఎస్‌సి, పోస్టులు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. అక్టోబర్ 15తేది లోపాల అర్హులైన వారు కోట ప్రాజెక్ట్‌లో దరఖాస్తులు సమర్పించాలని ఆమె కోరారు.అభ్యర్థులు పదోవతరగతి పాస్ ఉండాలని,21 నుంచి 35 సంవత్సరాల లోపు వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.

## అర్హులైన పేదలందరికీ నూతన పెన్షన్లు : ఎమ్మెల్యే



గూడూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: అర్హులైన పేదలందరికీ త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ప్రతిపక్షాలు ఏమీ చేయడం లేదని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు. పట్టణంలోని రాణి పేటలో ఎమ్మెల్యే సునీల్ కుమార్, అధికారులు, నాయకులు లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో పట్టణంలో నూతన రోడ్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ చైర్మన్ కిరణ్ కుమార్, నాయకులు నరసింహులు, కృష్ణకుమారి, తిరుపాలు, బిల్లు చెంచు రామయ్య, రహీం, మస్తాన్ నాయుడు, ఇస్రాయిల్,పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం సామాజిక బాధ్యత

గూడూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: రక్తదానం చేయడం వల్ల విపత్కర పరిస్థితుల్లో రక్తం వల్ల ప్రాణాలు నిలబెట్టవచ్చని రోడ్డు ప్రమాదాలు కాన్పుల సమయాల్లో కొన్ని సందర్భాల్లో రక్తం అందుబాటులో లేక ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఎదురవుతుందని గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరిటెంట్ షరీనా వెల్లడించారు. జాతీయ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నుండి డాక్టర్లు మరియు హాస్పిటల్స్ సిబ్బంది రక్తదానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ యాదవ్,పెటేటి చంద్ర నిల్, డాక్టర్ రాజా,హాస్పిటల్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్ బ్రిడ్జి వద్ద నీటిలో దిగి యువకుడు మృతి

గూడూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: గూడూరు మండలంలోని ఆదిశంకర కాలేజ్ వద్ద ఉన్న అండర్ బ్రిడ్జి దగ్గర గల నీటిలో మృతుడు రాణిపేట, ఇందిరమ్మ కాలనీ ఒకటవ వీధిలో ఉంటున్న అత్తివరం రాఘవులు కుమారుడు అత్తివరం రవీంద్ర (23) స్నేహితులతో కలిసి దిగి ప్రమాదవశాత్తు మరణించాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

బాలాయపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త: మండలంలోని యాచారం గ్రామానికి చెందిన గొట్టి సందీప్ చౌదరి, దీప్తి వివాహ వేడుకలకు హాజరై వారిని ఆశీర్వదించారు. నూతన వధూవరులకు అక్షింతలేసి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మునుగోటి విశ్వనాథం, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ దొంతు శారద, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, టౌన్ క్లబ్ అధ్యక్షులు లక్కమనేని కోటేశ్వరరావు, మాజీ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్క వెంకటేశ్వర్రావు, నాయకులు కోటేశ్వర్ రెడ్డి, రాయి మస్తాన్ నాయుడు, రాయి సత్యం నాయుడు, చంద్రయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అటు స్వామివారి వాహనసేవలు...ఇటు ప్రముఖుల పర్యటనలు

### -డిఐజి షిమోషి, ఎస్పీ లంకెల స్వీయపర్యవేక్షణతో అంతా ప్రశాంతం

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:



కలియుగవైకుంఠం తిరుమలలో భక్తుల మధ్య భగవంతుని బ్రహ్మోత్సవాలు తొమ్మిదిరోజులు ప్రశాంతంగా నిర్వహించేలా తిరుపతి జిల్లా పోలీసు యంత్రా ంగం కృషి ఎంతైనా ఉంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ సారి బ్రహ్మోత్సవాల్లో మాత్రం స్వయంగా అనంతపురం డిఐజి బాజ్‌పేయిషిమోషి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు ఇలా ఒకరేమిటి పోలీసు సిబ్బంది స్వామివారి వాహనసేవలను ప్రశాంతంగా భక్తులు వీక్షించేలా.... మూలవిరాట్టుతోబాటు వాహనసేవల్లో పాల్గొనేందుకు నిత్యం విచ్చేసిన ప్రముఖుల పర్యటనలను సాఫీగా చూశారు. పోలీసు వృత్తే కత్తిమీదసాములాంటిది. అయినా బిజీగా ఉన్నా తనదైన శైలిలో జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సాంకేతికతతో భద్రత ఏర్పాట్లు చేపట్టారు. తొమ్మిదిరోజులు స్వయంగా తిరుమల,తిరుపతిలో పర్యటిస్తూ ఎక్కడికక్కడ ఎప్పటికప్పుడు క్రిందిస్థాయి పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ నభూతోనభవిష్యతి అన్నరీతిలో బ్రహ్మోత్సవాలలో చిన్నపాటి సంఘటన జరగకుండా, భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టారు. బుధవారం ఉదయం జరిగిన రథోత్సవంలో భక్తులకు స్వామివారి దర్శనం చేసుకునేలా చక్కగా బందోబస్తు నిర్వహింపజేశారు. తిరుపతి జిల్లాకు రెండవసారి ఎస్పీగా రావడం,అదే సమయంలో బ్రహ్మోత్సవాలు ఆరంభంతో ఎక్కడా ఎలాంటి హడావిడి, టెన్షన్ లేకుండా సుబ్బరాయుడు పర్యవేక్షణలో జరగడంతో, ఆయన తనదైన అనుభవంతో భక్తులకు ప్రశాంతత చేకూర్చారు.

## రోజంతా పుణ్యస్నానాలు

### -"చక్రస్నానమహోత్సవానికి" చక్కటి ఏర్పాట్లు



తిరుమల,అక్టోబర్1ప్రభాతవార్తప్రతినిధి: ఎన్నోవేల పవిత్ర పుణ్య తీర్థాలతో కలుస్తున్న స్వామిపుష్కరిణిలో బ్రహ్మో త్సవాల చివరగా "చక్రస్నానమహోత్సవం" జరుగు తుంది. ఈ కార్యక్రమానికి టిటిడి అన్ని ఏర్పాట్లుపూర్తి చేసింది. గురువారం ఉదయం 6గంటల నుంచి 9గంటల వరకు జరిగే ఈ మహోత్సవానికి ఆలయానికి పక్కనే వున్న పుష్కరిణి సిద్ధమైంది. పవిత్రస్నానాలకు భక్తులు పుష్కరిణిలోనికి ప్రవేశించేందుకు, తిరిగి వెలుపలకు వెళ్ళేందుకు వీలుగా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగిందని టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. టిటిడి అధికారులు,విజిలెన్స్, పోలీసులు సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తారన్నారు. ఉదయం ఉత్సవ మూర్తులకు పుష్కరిణిలో స్నపనతిరుమంజనం అనంతరం స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానం రోజంతా చేసుకోవచ్చని తెలిపారు. భక్తులు సంయమనం పాటించి పుష్కరిణిలో స్నానం చేయాలని ఈఓ కోరారు.పుష్కరిణి వద్ద ఏర్పాట్లుపై బుధవారం ఉదయం ఈఓ , తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జెఈఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ మురళీకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, విఎస్ఓ సురేంద్ర పరిశీలించారు.

## రక్తదానంతో నిజమైన హీరో : ఎస్పీ తుషార్



చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణ రక్షకులుగా మారి నిజమైన హీరో కావాలని ఎస్పీ తుషార్ డూడి ఆకాంక్షిం చారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం పురస్కరించుకుని చిత్తూరు గుడిపాల చీలాపల్లి సిఎంసి ఆసుపత్రిలో బుధవారం జరిగిన రక్తదాన శిబిరానికి ఎస్పీ తుషార్ డూడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన గంటలోనే ప్రాణాలు రక్షించే సమయమని దీనిని గోల్డెన్ అవర్ అని పిలుస్తామని, ఆ సమయంలో రక్తం అందుబాటులో లేకుంటే ఎన్నో ప్రాణాలు కోల్పోతామని గుర్తు చేశారు. అనంతరం ఎస్పీ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఎంసి ఆసుపత్రి అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఉదయ్ జకారియా, మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ అలెక్స్, రక్తశాస్త్రం హెడ్ డాక్టర్ డాలి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ నిర్మల మార్గరెట్, చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌నాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ సూర్యనారాయణ, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివిధ అలంకారాల్లో అమ్మవార్లు



శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో బుధవారం విజయదశమి సందర్భంగా వివిధ ప్రాంతాల్లో వెలసిన అమ్మవార్ల ఆలయాల్లో వివిధ రూపాల్లో అలంకరించారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న ఏడు గంగమ్మల ఆలయంలో అమ్మవారికి లలితా దేవి అలంకారం జరిపారు. కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో వెలసిన అమ్మవారికి కనకదుర్గమ్మ అలంకారాన్ని నిర్వహించారు. ఇక బిపి అగ్రహారంలోని పెద్దగంగమ్మ, చిన్న గంగమ్మ, పొన్నాలమ్మ,బహుదూరుపేట నల్లగంగమ్మలకు మహిషాసుర మర్ధిని అలంకారం జరిపారు. బజారువీధిలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిత్య సుమంగళి అమ్మవారుగా తీర్చి దిద్దారు.బహాదూరు పేటలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి మహిషాసురమర్ధిని అలంకారం జరిపారు.కాగా చామండేశ్వరి ఆలయంలో వెలసిన అమ్మవారికి మహిషాసుర మర్ధిని అలంకారం జరిపారు.

## ఘంటసాల విగ్రహానికి పాలాభిషేకం



తిరుపతి,అక్టోబర్ 1 ప్రభాతవార్త: అమరగాయకుడు,తెలుగువారి మదిలో చిరస్థాయిగా నిలిచిన ఘంటసాల ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రా యుడని రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. నెలమొదటిన తిరుపతిలోని ఆయన విగ్రహానికి బుధవారం ఉదయం రాయలసీమ రంగస్థలి కళాకారులు పాలాభిషేకం చేసి,విశేష పుష్పాంజలి ఘటించారు. నగరంలోని భవానీనగర్ కూడలిలో ఉన్న ఘంటసాల విగ్రహానికి రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీ నాథరెడ్డి, కళాకారులు కెఎన్ రాజా, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్, కస్పాపద్మనాభం, ఉపాధ్యాయుడు తిరుమలయ్య, శాంబోలు హరినాథ్,ఆంజనేయులు, చంద్రశేఖర్, సురేషస్వామి తదితరులు పుష్పాంజలి ఘటించారు.

## చౌదరిని సత్కరించిన తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్



తిరుపతి విద్య అక్టోబర్ 1 ప్రభాతవార్త: ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కె.వి చౌదరిని బుధవారం తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో స్వామి వారి చిత్రపటం ఇచ్చి, శాలువా తో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చారు. తిరుపతికి చెందిన కె.విచౌదరి రాష్ట్ర ఉపాధ్యక్షులు కావడం పట్ల తమకెంతో సంతోషకరంగా ఉందని తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మోహన్ కుమార్ రాజు కార్యదర్శి వాసుదేవన్ తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ కోశాధికారి అయ్యప్ప, కార్యవర్గ సభ్యులు మలిశెట్టి రవి,చక్రపాణి, శ్రీధర్, మధుసూదన్ రఘురామిరెడ్డి పాల్గొన్నారు.



దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తిరుపతి చింతకాయల వీధిలో వెలసిన కరకమాని గంగమ్మకు ప్రత్యేక అలంకరణ.



అసుర సంహారిణీ మహిషాసుర మర్ధినిగా బోయకొండ గంగమ్మ భక్తులకు దర్శనమిచ్చారు.